నిజం మా నైజం...!
RNI NO:TELTEL/2022/81794
# వాస్తవ తెలంగాణ
VASTHAVA TELANGANA DAILY
తెలుగు దినపత్రిక
PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH
www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 5 | సంచిక: 19 | శుక్రవారం, 19 జూన్ 2026 | పేజీలు - 8 | వెల : 3/-






## రేవంత్ కేబినెట్.. స్మార్ట్!

తెలంగాణలో ఈ- కేబినెట్ విధానం

ఆన్‌లైన్‌లో సీఎం రేవంత్ మంత్రివర్గం భేటీ

- మంత్రులందరికీ ట్యాబ్స్ అందజేత
- భద్రత, గోప్యత పెరుగుతుందని అభిప్రాయం
- సాఫ్ట్‌వేర్ కోసం ₹రెండు కోట్లు వెచ్చించనున్న ప్రభుత్వం
- వ్యవసాయ రంగంపై అనధికార కేబినెట్‌లో సీఎం రేవంత్ సమీక్ష

రాష్ట్ర మంత్రివర్గ సమావేశాలను ఇక నుంచి 'ఈ కేబినెట్' విధానంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తెలంగాణ డిజిటల్ కేబినెట్ నిర్వహణకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులకు మంత్రి శ్రీధర్ బాబు స్పెషల్ ట్యాబ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిజిటల్ కేబినెట్ అమలు తీరును పరిశీలించారు. ఈ కేబినెట్ విధానంతో మంత్రివర్గ ఎజెండాలు, నోట్‌లు, నిర్ణయాలు, ఫైళ్లు పూర్తిగా డిజిటల్ రూపంలో అందుబాటులో ఉంటాయి. వాటిని సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు ట్యాబ్, కంప్యూటర్ ద్వారా చూసుకునేందుకు అవకాశం ఉంటుంది.

వాస్తవ తెలంగాణ

# పేదలు సన్న బియ్యం తినాలి

**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** రైతాంగాన్ని అదుకునేందుకు ప్రజాప్రభుత్వం ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం భట్టి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తి, ధాన్యం కొనుగోలు కార్యకలాపాలు, నిల్వ సదుపాయాలు, వానకాలం సాగు పై క్యా బినెట్ సబ్ కమిటీ చర్చించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయంగా, అంతర్జాతీయంగా డిమాండ్ ఉన్న మేలు రకాల సాగుకు రైతులను ప్రోత్సహించాలన్నారు. 'పేదలు కూడా సన్న బియ్యం తినాలి. రైతులను ఆర్థికంగా ఆదుకోవాలి. ఆ సంకల్పంతో ప్రజా ప్రభుత్వం నిర్ణయాలను తీసుకుని ముందుకు వెళుతోంది' అన్నారు. రైతులు బీపీటీ 5204, తెలంగాణ సోనా (ఆర్ఎన్ఆర్ 15048), కేఎన్ఎం -1638, జై శ్రీరామ్, హెచ్ఎంటీ రకాల వంగ



డాలను రైతులు పెద్ద ఎత్తున సాగు చేసుకునేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని రైతు కమిషన్ ప్రభుత్వానికి సిఫారసు చేసిందని గుర్తు చేశారు. మేలుజాతి వంగడాలు సమృద్ధిగా ఉన్నాయన్నారు. కాబట్టి వీటిని సాగు చేస్తే రైతులకు ఆదాయం గణనీయంగా ఉంటుదని వ్యవసాయ కమిషన్ తెలిపిందని చెప్పారు. ప్రభుత్వం ఈ వంగడాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, గ్రామ గ్రామాన రైతులను చైతన్యపరిచేందుకు ప్రత్యేక అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని కోరినట్టు తెలిపారు. రాబోయే సీజన్లలో ఈ రకాలను పెద్ద ఎత్తున ప్రోత్సహించడం ద్వారా అటు రైతులకు అదనపు ఆదాయం, ఇటు మార్కెట్ రంగానికి పూర్తి ప్రయోజనం చేకూరుతుందన్నారు. వరి సాగులో తెలంగాణ రాష్ట్రం మరింత లాభదా యకమైన దిశగా అడుగులు వేస్తుందని వ్యవ సాయ కమిషన్ సైతం కేబినెట్ సబ్ కమిటీకి నివేదించిందని తెలిపారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా..

కొనుగోళ్ళకు తగ్గిస్తూ మనల్ని ఇబ్బంది పెడుతోందని చెప్పారు. బాయిల్డ్ రైస్ ను ఏమాత్రం కొనుగోలు చేయడం లేదన్నారు. రాష్ట్ర రైతాంగాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తోందని చెప్పారు. ఈ సమావేశంలో రైతు కమిషన్ చైర్మెన్ కోదండరెడ్డి, సీడ్ కార్పొరేషన్ చైర్మెన్ అన్వేష్ రెడ్డి, సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, జాతీయ మిల్లర్ల సంఘం అధ్యక్షులు దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




- 24 ఏళ్ల తర్వాత ఓటర్ల జాబితాలో సవరణలు
- హిస్టారికల్ డెసిషన్ తీసుకున్న ఎన్నికల కమిషన్
- ఎలక్ట్రోరల్ ఎర్త్‌క్వేక్‌గా భావిస్తున్న రాజకీయ పార్టీలు
- ఏపీ, తెలంగాణలో లక్షలాది ఓట్లు డేంజర్ జోన్‌లోకి
- ఒకే వ్యక్తికి రెండు, మూడు చోట్ల ఓట్లు
- గందరగోళంగా మారిపోయిన ఈసీ డేటాబేస్
- అన్ మ్యాప్డ్ ఓటర్లను సమూలంగా తొలగించే చాన్స్

మీరు ఆంధ్రప్రదేశ్ లేదా తెలంగాణలో ఓటరా? అయితే మీకో షాకింగ్ న్యూస్. 24 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా కేంద్ర ఎన్నికల సంఘం ఇరు రాష్ట్రాల్లో ఒక హిస్టారిక్ డెసిషన్ తీసుకుంది. ఎప్పుడో 2002–2004 కాలంలో జరిగిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను మళ్లీ ఇప్పుడు 2026లో అఫీషియల్‌గా రీస్టార్ట్ చేసింది. అంటే మీ ఓటర్ ఐడీ కార్డు కేవలం మీ జేబులో ఉంటే సరిపోదు, ఈ సరి కొత్త సర్వేలో మీ వివరాలు మ్యాచ్ అవ్వకపోతే మీ ఓటు కాస్త.. లిస్ట్ నుంచి గల్లంతు కావడం ఖాయం. వాస్తవ తెలంగాణ



ఏపీ, తెలంగాణ ప్రజలకు బిగ్ అలర్ట్.. మీ ఓటు భద్రమేనా? .. ఈ విషయాన్ని కాస్త సీరియస్‌గా తీసుకోవాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కాంగ్రెస్ ముఖ్యనేతలు మహేష్‌గౌడ్, రేవంత్‌రెడ్డి అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం కనుసన్నల్లో ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటరు సవరణ ప్రక్రియపై దేశ వ్యాప్తంగా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అందుకని నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహించి అప్రమత్తంగా ఉండాలని పార్టీ నేతలను, కేడర్‌ను విపక్ష నేతలు చైతన్యం చేస్తున్నారు. అయితే.. పొలిటికల్ లీడర్లు ఎందుకిలా పదే పదే జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నారనే సందేహం చాలామందికి కలగవచ్చు. దీనికి బీహార్, కేరళ, పశ్చిమబెంగాల్‌లో జనరల్ ఎలక్షన్స్‌కు ముందు జరిగిన సర్ ప్రక్రియ తీరును లీడర్లంతా ఉదాహరణగా చెబుతున్నారు. ఆయా రాష్ట్రాల్లో సర్ తర్వాత అక్కడున్న ప్రభుత్వాలు ఓటమి చెందిన తీరు కళ్లముందు సజీవ సాక్ష్యంగా ఉందని స్పష్టంచేస్తున్నారు.

# నేటి నుంచి వనమహోత్సవం..




**హైదరాబాద్ : వాస్తవ తెలంగాణ** వనమహోత్సవం కార్యక్రమానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. నేడు రంగారెడ్డి జిల్లా గుర్రంగూడ ఎకో పార్కులో ఈ వనమహోత్సవం–2026 కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించి, నాగలింగం మొక్కను నాటనున్నారు. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 16.06 కోట్ల మొక్కలు నాటే లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించుకుంది. ఇందుకోసం 13,242 నర్సరీల్లో మొక్కలు సిద్ధం చేశారు. అలాగే ఇవాళ రూ.35.50 కోట్ల అభివృద్ధి పనులకు కూడా సీఎం శ్రీకారం చుట్టనున్నారు.

# వారు దండుపాళ్యం నాయకులు



**ఖమ్మం వాస్తవ తెలంగాణ** రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి ఆగిపోయి అనేక అరాచకాలు నడుస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హిట్లర్ ఆదర్శమంటున్న రేవంత్ రెడ్డి.. వెలుగుమట్లలో రాక్షసుడి లాగా అర్ధరాత్రి వెయ్యి ఇండ్లు కూలగొట్టించారని అన్నారు. పేదలు రోడ్డున పడితే ముఖ్యమంత్రికి పైశాచిక ఆనందంగా అనిపిస్తుందన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు దండుపాళ్యం నాయకులని విమర్శించారు. రెవెన్యూ మంత్రి అవినీతి సామ్రాజ్యం పెరిగిపోతోందని తెలిపారు. వ్యవసాయ మంత్రి అక్రమాలు రోజుకు ఒక్కటి బయటకు వస్తున్నాయన్నారు. ఇష్టం వచ్చినట్టు దోచుకుంటున్న కాంగ్రెస్ మళ్ళీ గెలవదన్నారు. బుధవారం ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం ఎదులాపురం మున్సిపాలిటీ వెంకటగిరిలోని హర్ష కన్వెన్షన్ హాల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎస్ఐఆర్‌పై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఒక మంత్రి భూముల కబ్జాలకు పాల్పడుతుంటే, మరో మంత్రి వ్యవసాయ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టారన్నారు. ఇక ఆర్థిక మంత్రి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అస్తవ్యస్తం చేశారని విమర్శించారు. కేసీఆర్ అప్పుల పాలు చేశాడని మాట్లాడుతున్నారని, రూ. లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం కట్టారని, సీతారామ 80 శాతం పూర్తి చేశారని చెప్పారు. కేసీఆర్ చేసిన అప్పులకు రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి సజీవ సాక్షాలుగా ఉన్నాయన్నారు. ఖమ్మంలో రెండు నర్సింగ్ కాలేజీలు, రెండు మెడికల్ కాలేజీలు కట్టించింది కేసీఆర్ అని అన్నారు. (మిగతా 5లో..)

# తారా ప్రభుత్వ కళాశాలలో డిజిటల్ లెర్నింగ్ శిక్షణ ప్రారంభం












**నదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాలోతారా ప్రభుత్వ కళాశాల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్న, అక్క మెంటార్ షిప్ కార్యక్రమములో భాగంగా కమీషనరేట్ ఆఫ్ కాలేజీ ఎట్ ఎడ్యుకేషన్ వారి సహకారముతో రెండు రోజుల డిజిటల్ లెర్నింగ్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎం ప్రవీణ తెలిపినారుఈ కార్యక్రమంలో భాగంగా ప్రస్తుత విద్యాసంవత్సరము లోని తృతీయ సంవత్సరము చదువుతున్న విద్యార్థులకు ఇంటెన్సివ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ నాగప్రసాద్ డాక్టర్ సాలమన్ రాజు మరియు ఉమామహేశ్వరి నోడల్ ఆఫీసర్లుగా వ్యవహరిస్తున్నారనిపేర్కొన్నారువిఎన్ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ అధ్యాపకురాలు డి. సౌమ్య విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెంట్ మరియు డిజిటల్ లెర్నింగ్ వినియోగము తదితర అంశాలపై ఈ రెండు రోజులపాటు శిక్షణను ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారుఈ తరగతుల ద్వారా విద్యార్థులలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సాంకేతిక పరిజ్ఞానం పెంపొందడమే కాకుండాదానిని అవగాహన చేసుకుని భవిష్యత్తు జీవితములో సమర్థవంతంగా వినియోగించుకొనుటకు తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోఅధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా గోపాల్ రెడ్డి నగర్ లో 20 లక్షలతో సి సి రోడ్ల నిర్మాణం పనులు...

### చిత్రపటానికి పాలాభిషేకం : ఎంపిఆర్ కి, శివమణి కి కాలనీ వాసుల కృతజ్ఞతలు...







**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్,/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం గోపాల్ కృష్ణ నాగర్ కాప్రా డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పడమటి మల్లారెడ్డిలి మాజీ కార్పొరేటర్ లి స్వర్ణరాజ్ శివమణిలి తో కలిసి గోపాల్ రెడ్డి నగర్ లో నూతన సిసి రోడ్ల నిర్మాణం పనులు కాలనీ వాసులచే ప్రారంభించి భూమిపూజలో పాల్గొన్నారు. మల్లారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో కాప్రా డివిజన్లో నిరంతరంగా అభివృద్ధికి ఎంతో సహకరిస్తున్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి కి మరియు కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి కి ప్రత్యేక ధన్యవాదాలు “గోపాల్ రెడ్డి నగర్ లో త్వరలో 46 లక్షల నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. గత దశాబ్ద కాలంగా జరగని అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రజాపాలనలో జరుగుతున్నాయని గోపాల్ రెడ్డినగర్ కాలనీ వాసులు కొనియాడుతూ సి ఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గవర్నర్ చేతుల మీదుగా ఎంబీబీఎస్ విద్యార్థులకు ఆర్థిక సహాయం





**ఉప్పల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి బి ఎల్ ఆర్ ట్రస్ట్ తో పేద విద్యార్థులకు చేయూత అందించాలన్న ఉద్దేశం తో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా, బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంబీబీఎస్ చదువుతున్న 5 మంది విద్యార్థులకు సుమారు రూ. 3 లక్షల విలువైన చెక్కులను ఎంపీ ఈటెల రాజేందర్ సమక్షం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అందజేశారు. వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఆర్థికంగా తోడ్పాటునందించడం ద్వారా వారి ఉన్నత విద్యా లక్ష్యాలకు ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో ఈ సహాయం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థులు సమాజానికి సేవ చేసే ఉత్తమ వైద్యులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు. విద్య ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్కు, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా విద్యాధికారిని కలిసిన మండల విద్యాధికారి సన్మానం





**నదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాలో డీ ఈ వో కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి నిగురువారం సదాశివపేట మండల విద్యాధికారి శంకర్ కలిసి సదాశివపేట మండలంలోని పలు విద్యా సమస్యలను డిఇఓ దృష్టికి తీసుకురావడం జరిగింది. విద్యా సమస్యల పరిష్కారం కోసం డీఈఓ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా సదాశివపేట మండలంలోని నిజాంపూర్ కె ప్రాథమిక పాఠశాల గోడ పత్రికను డీఈవో రోహిణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి కృషిచేస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణను అభినందించారు. అంతకు ముందు డిఇఓ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిఈబి సెక్రటరీ లింబాజి,సంగారెడ్డి మండల విద్యాధికారి విద్యాసాగర్, ఉపాధ్యాయులు శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాల విక్రయాలు చేస్తున్న మాస్టర్ మైండ్ పాఠశాలపై ఏఐఎస్ఎఫ్ ఆందోళన అధికారుల చర్యలతో పుస్తకాల గది సీజ్





**సంగారెడ్డి జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి** //సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఉన్న మాస్టర్ మైండ్ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు విక్రయిస్తున్నారనే సమాచారంతో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో పాఠశాల ఎదుట ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. విద్యను వ్యాపారంగా మార్చుతూ విద్యార్థులు, తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం మోపే విధంగా పాఠశాల యాజ మాన్యం వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ ఏఐఎస్ఎఫ్ నాయకులు పాఠశాల ముందు ధర్నాకు దిగారు. ఈ విషయాన్ని స్థానిక మండల విద్యాధికారి (ఎంఈఓ) దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి సీఆర్పీలను పాఠశాలకు పంపించారు. అధికారులు పాఠశాలలో తనిఖీలు నిర్వహించి పుస్తకాల విక్రయాలు జరుగుతున్న గదిని పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాల విక్రయం జరుగుతున్నట్లు గుర్తించి సంబంధిత గదిని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి దత్తు రెడ్డి మాట్లాడుతూ విద్య హక్కు చట్టం, విద్యాశాఖ మార్గదర్శకాలను తుంగలో తొక్కుతూ కొన్ని ప్రైవేట్ పాఠశాలలు విద్యను పూర్తిగా వ్యాపారంగా మార్చేశాయని విమర్శించారు. పాఠశాలల ఆవరణలోనే పుస్తకాలు, యూనిఫాంలు, ఇతర విద్యా సామగ్రి విక్రయించడం ద్వారా తల్లిదండ్రులను బలవంతపు కొనుగోళ్లకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం రూపొందించిన నిబంధనలను ఉల్లంఘించడం అత్యంత బాధ్యతారాహిత్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినప్పటికీ కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు వాటిని పట్టించుకోకుండా యథేచ్ఛగా పుస్తకాల వ్యాపారం కొనసాగిస్తున్నాయని అన్నారు. మార్కెట్లో అందుబాటులో ఉన్న పుస్తకాలను ఎక్కడి నుంచైనా కొనుగోలు చేసే స్వేచ్ఛ తల్లిదండ్రులకు ఉండాలని, అయితే కొన్ని పాఠశాలలు తమ వద్దనే కొనుగోలు చేయాలని ఒత్తిడి తీసుకురావడం అన్యాయమని తెలిపారు. ఇటువంటి చర్యలు విద్యార్థుల కుటుంబాలపై అదనపు ఆర్థిక భారాన్ని మోపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారులు అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అక్రమ పుస్తకాల విక్రయాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. నిబంధనలను ఉల్లంఘించే పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే గుర్తింపు రద్దు చేసే వరకు చర్యలు చేపట్టాలని కోరారు. విద్యను వ్యాపార వస్తువుగా మార్చే ప్రయత్నాలను ఏఐఎస్ఎఫ్ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో జిల్లాలోని ఏ ప్రైవేట్ పాఠశాలలోనైనా పుస్తకాలు, యూనిఫాంలు లేదా ఇతర విద్యా సామగ్రి అక్రమంగా విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు, విద్యాశాఖ కార్యాలయాల ముట్టడులు నిర్వహిస్తామని హెచ్చరించారు. విద్యార్థులు, తల్లిదండ్రుల హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు లింగం, రాకేష్, అభిషేక్ పాల్గొన్నారు.

# సచివాలయం ముట్టడికి జర్నలిస్టుల యత్నం

## -అడ్డుకున్న పోలీసులు గన్ పార్కు వద్ద అరెస్టులు




**హైదరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** రాష్ట్ర ప్రభుత్వ వివక్ష, నిర్లక్ష్య వైఖరికి నిరసనగా, తమ డిమాండ్ల సాధనకై గురువారం జర్నలిస్టులు ''ఛలో హైదరాబాద్''కార్యక్రమం నిర్వహించారు. గన్ పార్క్ నుంచి సచివాలయం ముట్టడికి బయలుదేరిన జర్నలిస్టులను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఇచ్చిన ''ఛలో హైదరాబాద్'' పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల నుంచి తరలివచ్చిన జర్నలిస్టుల గన్ పార్క్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ వ్యవస్థాపక, రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య గన్ పార్క్ లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పూలు పెట్టి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ అమరవీరుల స్థూపానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో పన్నెండేళ్ళుగా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా పాలకులు వివక్ష చూపుతున్నారని విమర్శించారు. తెలంగాణ కోసం తెలంగాణ జర్నలిస్టులు అన్న నినాదంతో తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన జర్నలిస్టులను పాలకులు చిన్నచూపు చూడడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ, జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం మొండి చేయి చూపుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. తెలంగాణలో అనేక చిన్న, మధ్య తరహా పత్రికలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని, రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం అడ్వర్టైజ్మెంట్స్ బిల్స్ ఇవడంలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్స్ వెంటనే ఇవ్వాలని, ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డుతో పాటు హెల్త్ కార్డు ఇవ్వాలని, గ్రేటర్ హైదరాబాద్ తో సహా రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్లస్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్ఎన్ఐ, పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ తో రెగ్యులారిటీ ఉన్న పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని, జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లు, కళాశాలల్లో ఉచిత విద్యను అందించాలని, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి జర్నలిస్టుకు ఉచిత బీమా పథకం ఏర్పాటు చేయాలని, 60 సంవత్సరాలు దాటిన జర్నలిస్టులకు పెన్షన్లు ఇవ్వాలని, జర్నలిస్టుల సంక్షేమానికి బడ్జెట్ లో రూ.100 కోట్లు కేటాయించాలని, జర్నలిస్టుకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన అనేక మంది జర్నలిస్టులు పాల్గొని ప్లకార్డులతో నినదించారు. అనంతరం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించగా పోలీసులు వారిని అడ్డుకొని అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిని పంజాగుట్ట పోలీస్ స్టేషన్, ఆసిఫ్ నగర్ పోలీస్ స్టేషన్ లకు తరలించారు. జర్నలిస్టుల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం నెరవేర్చకపోతే రాబోయే కాలంలో గత ప్రభుత్వాని పట్టిన గతే ఈ ప్రజా ప్రభుత్వానికీ పడుతుందని మామిడి సోమయ్య హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కో-కన్వీనర్లు బండి విజయ్ కుమార్, యాదగిరి, తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ చిర్రా శ్రీనివాస్, దామెర జగదీశ్వర్ గుప్తా, కే. పాండురంగారావు, పద్మనాభరావు, సామ్రాట్ గుప్తా, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవి కుమార్, కో-కన్వీనర్లు ఆర్. శ్రీనివాస్ గౌడ్, సంతోష్ కుమార్, ఎం.రవికుమార్, సుభాష్, రేగటి వెంకన్న, ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నానబాల రామకృష్ణ, అర్వపల్లి నగేష్, మహబూబ్ నగర్ జిల్లా కార్యాధ్యక్షుడు గండీటి నర్సింహా, కార్యదర్శి గోపాల్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మధు, సూర్యాపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాల్వాయి జానయ్య, ముషం హరిప్రసాద్, వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జక్కుల విజయ్ కుమార్, స్వామిదాస్, పాలడుగు సురేందర్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు దూమర్ల బాస్కర్, రంగారెడ్డి జిల్లా నాయకులు అశోక్ కుమార్ గౌడ్, పర్వతాలు, మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లేశం, గడ్డమీది అశోక్, కుత్బుల్లాపూర్ ఎలక్ట్రానిక్ మీడియా మాజీ అధ్యక్షులు కట్ట దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



# ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు జూనియర్ కళాశాల లో నెలకొన్న అక్రమాలు..

**ఇష్టానుసారంగా ఫీజులు దోపిడీ రిజర్వేషన్ల ఉల్లంఘన : వినతి పత్రం అందించినా మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి,.**
**బీజేపీ అధికార ప్రతినిధి తాడురి శ్రీనివాస్**






**ఉప్పల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం గురువారం ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి మరియు ఎక్స్ ఎంబీసీ చైర్మన్ బిజెపి అధికార ప్రతినిధి తాడూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా మండలి నాంపల్లి ఆఫీసులో ఇంటర్మీడియట్ కాలేజీలలో ఫీజుల గురించి వసతులు గురించి ఇతర సమస్యల మీద ఇంటర్మీడియట్ విద్యా మండలి వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలోని పలు కళాశాలలో ఒకే తరగతిలో చదివే విద్యార్థులు నుండి యాజమాన్యులు వీరసారాలు చేస్తూ ఒక్కో విద్యార్థి దగ్గర ఒక రకమైన ఫీజును వసూలు చేస్తున్నారని ఇది అత్యంత అన్యాయం విద్యా నియమావళికి విరుద్ధంగా ఒక వ్యాపార సంస్థలు చేస్తున్నట్టుగా విద్యార్థులను వేలంపాటలో పెట్టి బేరమాటల్ సిగ్గుచేటు ప్రభుత్వ నిర్ణయించిన ఫీజు స్ట్రక్చర్ కాదని యాజమాన్యాలు తమకు నచ్చినట్లుగా ఫీజులు వసూలు చేస్తున్నారని విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడం చాలా విచారకరమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం అత్యంత అమానుషమని అన్నారు. ఈ సందర్భంగా తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ నిబంధన ప్రకారం ఇంటర్మీడియట్ అడ్మిషన్ లో ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లు తప్పనిసరిగా పాటించాలి పేద మధ్యతరగతి మరియు వెనుకబడిన వర్గాల విద్యార్థులకు రాజ్యాంగబద్ధంగా దక్కాల్సిన రిజర్వేషన్లు ప్రైవేట్ కళాశాలలో కాలు రాస్తున్నాయని అన్నారు.

ఈ విషయం ప్రభుత్వం బోర్డు పట్టించుకోకపోవడం దారుణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బిజెపి సీనియర్ నాయకులు ధర్మారెడ్డి , తినలేరు హనుమంతరావు, వై సత్యనారాయణ రావు ఎనుముల మహేష్ కుమార్ బిజెపి ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మారినేని ఫణీంద్ర ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు ముదిరాజ్ సీనియర్ నాయకులు బేకరీ రవీందర్ రెడ్డి కాటేపల్లి రవీందర్ రెడ్డి గడ్డం సాయికిరణ్ మల్లాపూర్ బిజెపి అధ్యక్షులు గూడూరు శైలేష్ రెడ్డి సీనియర్ నాయకులు సీతారాం రెడ్డి సందీప్ యాదవ్ విజయ్ కుమార్ యాదగిరి చారి మాధవ శ్రీనివాసరావు మురళి తదితరులు పాల్గొన్నారు.

# రాంపల్లి - చర్లపల్లి మార్గంలోని డంపింగ్ యార్డును పరిశీలించిన అధికారులు..

## -కాంగ్రెస్ యువ నాయకులు జీవన్ రెడ్డి







**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ రాంపల్లి నుండి చర్లపల్లి వెళ్లే మార్గంలోని డంపింగ్ యార్డులో రాత్రివేళల్లో చెత్తను కాల్చడం వల్ల కాలనీల వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించేందుకు జోనల్ కమిషనర్ , కలెక్టర్ రాధికా గుప్తా, డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డి , కాంగ్రెస్ నాయకులు కౌకుంట్ల జీవన్ రెడ్డి , అల్ కాలనీ వెల్ఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణుగోపాల్ , అల్ కాలనీ వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్ , రామ్ రెడ్డి , రామకృష్ణ మరియు కాలనీల వాసులు కలిసి డంపింగ్ యార్డును సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాధికా గుప్తా డంపింగ్ యార్డులోని చెత్తను తక్షణమే తొలగించాలని, వాహనాల రాకపోకలకు ఒకే మార్గాన్ని ఏర్పాటు చేయాలని, అలాగే కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

# ఉదయం 5 గంటల నుంచే బీఆర్ఎస్ నాయకుల అరెస్టులు అరెస్టులు దుర్మార్గమైన చర్య

**ప్రతిపక్షాలపై కాకుండా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి**
**లాఠీలు, తూటాలు, అరెస్టులకు భయపడేది కాదు బీఆర్ఎస్ పార్టీ**
**పట్టణ పార్టీ కన్వీనర్, కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు**







**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్ :-** మెదక్ పట్టణంలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు తెల్లవారుజామున 5 గంటల నుంచే ముందస్తుగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని పట్టణ పార్టీ కన్వీనర్, కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు విమర్శించారు. ఈ సందర్భంగా మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి కారణం చెప్పకుండా ఉదయం నుంచే పలువురు బీఆర్ఎస్ నాయకులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారని తెలిపారు. అనంతరం సీఎం నివాసం ముట్టడి చేసే అవకాశముందని భావించి ముందస్తు అరెస్టులు చేసినట్లు పోలీసులు చెప్పారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీకి అరెస్టులు కొత్త కాదని, తెలంగాణ ఉద్యమ సమయంలో ఎన్నో అరెస్టులు, లాఠీచార్జీలు, కేసులు, తూటాలను ఎదుర్కొంటూ ప్రజల కోసం పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. లాఠీలు, తూటాలు, అరెస్టులకు తమ పార్టీ నాయకులు భయపడరని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం, ప్రతిపక్ష నాయకులపై దృష్టి సారించడం సరికాదని విమర్శించారు. అరెస్టులతో బీఆర్ఎస్ నాయకులను భయభ్రాంతులకు గురి చేయలేరని, ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు అయ్యే వరకు ప్రజల పక్షాన పార్టీ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని హెచ్చరించారు. అరెస్టయిన వారిలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కోకన్వీనర్ కృష్ణ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు బట్టి ఉదయ్ కుమార్, దీపక్ కుమార్, జుబేర్ అహ్మద్, మాజీ కౌన్సిలర్ మాయ మల్లేశం, నాయకులు ప్రభు రెడ్డి, ఇందాద్ సాయి తదితరులు ఉన్నారు.

# తార ప్రభుత్వ కళాశాల అటానమస్ సంగారెడ్డి

**యు జి. ద్వితీయమరియు తృతీయ సంవత్సరంతరగతులు ప్రారంభం**



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి, జిల్లాలో జూన్ 18 2026తార ప్రభుత్వ కళాశాల అటానమస సంగారెడ్డి నందు బి.ఏ. బి.కాం. బిఎస్‌సి బి.బి.ఏ. ద్వితీయ మరియు తృతీయ సంవత్సరం విద్యార్థులకు 2026-27 విద్యా సంవత్సర తరగతులు జూన్ 18, 2026 నుండి ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. ఎం. ప్రవీణ గారు తెలిపారు. అన్ని ద్వితీయ మరియు తృతీయ సంవత్సరం విద్యార్థులు మొదటి రోజు నుండే కళాశాలకు క్రమం తప్పకుండా హాజరై తరగతుల్లో పాల్గొనాలని సూచించారు. విశ్వవిద్యాలయ నిబంధనల ప్రకారం 75% హాజరు తప్పనిసరి అని, నిర్దేశిత హాజరు శాతం లేని విద్యార్థులు సెమిస్టర్ పరీక్షలకు అర్హత పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థులు ప్రతిరోజూ సమయానికి కళాశాలకు హాజరవుతూ అధ్యాపకులు నిర్వహించే బోధన, ప్రాక్టికల్స్, సెమినార్లు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు మరియు ఇతర అకాడమిక్ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనాలని కోరారు. కళాశాల విద్యార్థుల విద్యా ప్రగతి ఉపాధి అవకాశాలు మరియు వ్యక్తిత్వ వికాసానికి కృషి అవసరమైన అన్ని సౌకర్యాలను అందిస్తున్నందున ప్రతి విద్యార్థి ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలియచేశారు

# వారు దండుపాళ్యం నాయకులు

(మొదటి పేజీ తరువాయి)

**కాంగ్రెస్ పాలనలో విధ్వంసం**

విధ్వంసం తప్ప కాంగ్రెస్ నాయకులకు వికాసం తెలియదని కేటీఆర్ విమర్శించారు. యూరియా దుకాణం ముందు రైతులు నిలబడే దుస్థితి వచ్చిందన్నారు. కేసీఆర్ రద్దు చేసిన భూమి శిస్తూ మళ్లీ విధిస్తామంటున్నారని చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అక్రమాలు పాలేరు నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి తెలియాలన్నారు. వీడియో దృశ్యాలను సభా వేదికపై ప్రదర్శించారు. పొంగులేటి మోడీ కాళ్ళు పట్టుకున్నాడని, అందుకే ఈడీ దాడులపై కేసులు పెట్టలేదన్నారు. కోటి ఎకరాల భూములు 22ఏ కింద పెట్టారని తెలిపారు. అధికారం అడ్డుపెట్టుకుని వట్టినాగులపల్లిలో రైతులపై దాడులు చేసిందని అన్నారు. పాలేరులో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా గులాబీ జెండా ఎగురుతుందన్నారు. 20 లక్షల ఇండ్లు కడితేనే ఓటు అడుగుతామని చెప్పారని, మాట మీద నిలబడే దమ్ము ఉందా అని పొంగులేటిని ప్రశ్నించారు. ములుగు జిల్లాలో రూ. 12 కోట్ల క్యూబిక్ మీటర్ల ఇసుక దోపిడీకి పొంగులేటి శ్రీకారం చుట్టాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**బూత్‌ల వారీగా బలమైన కమిటీలు**

రాష్ట్రంలో ఓటర్ లిస్టుల వడపోత కొనసాగుతోందని, ఎస్ఐఆర్ విషయంలో నిర్లక్ష్యం చేస్తే తీవ్ర నష్టం చోటుచేసుకుంటుందని కేటీఆర్ హెచ్చరించారు. సర్‌ను పట్టించుకోకపోతే తీవ్రంగా నష్టపోతామని హెచ్చరించారు. రాష్ట్రంలో 3.39 కోట్ల మంది ఓటర్లు, 35,985 పోలింగ్ బూత్‌లు ఉన్నాయన్నారు. ప్రతి పోలింగ్ బూత్‌కు బీఆర్ఎస్ పార్టీ నుంచి కూడా ఒక బీఎల్ఏను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పాలేరు నియోజకవర్గంలో అనుమానాస్పదంగా 10 వేల ఓట్లు ఉన్నాయన్నారు. ఎంత పెద్ద నాయకుడైనా సొంత బూత్‌లో మెజారిటీ తీసుకొచ్చి చూపెట్టండని తమ పార్టీ నేతలకు సూచించారు. ఇప్పుడు కరెక్ట్ గా పని చేస్తేనే రేపు మంచి రోజులు వస్తాయన్నారు. పటిష్టమైన కమిటీ నిర్మాణం జరిగితేనే భవిష్యత్తు బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు తక్కలపల్లి రవీందర్రావు, తాత మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చ నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షుడు లింగాల కమల్ రాజ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, దిండిగాల రాజేందర్, మరికంటి ధనలక్ష్మి, పాలేరు నియోజకవర్గ నాలుగు మండలాల పార్టీ మాజీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, భాషబోయిన వీరన్న, వున్నం బ్రహ్మయ్య, వేముల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ త్రివేణివనం- ఎకో పార్కును వర్చువల్‌గా ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## పాల్గొన్న జహీరాబాద్ ఎంపి సురేష్ షెట్కార్, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

**జహీరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్** జహీరాబాద్ పట్టణ శివారులో జాతీయ రహదారి పక్కన అటవీ శాఖ ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న త్రివేణివనం- ఫారెస్ట్ ఎకో పార్కును రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం హైద్రాబాద్ నుండి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ మాట్లాడుతూ పచ్చదనం పెంపు, పర్యావరణ పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పచ్చని వాతావరణం నెలకొల్పాలనే లక్ష్యంతో వనమహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 11 ఎకో పార్కులను ముఖ్యమంత్రి వర్చువల్‌గా ప్రారంభించడం సంతోషకరమన్నారు. జహీరాబాద్ ప్రాంతం నిమ్జ్ ద్వారా పారిశ్రామిక స్మార్ట్ సిటీగా రూపుదిద్దు కుంటోందని, భారీ పరిశ్రమలు రావడంతో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. జాతీయ రహదారి పక్కనే 208 ఎకరాల విస్తీర్ణంలో త్రివేణివనం అటవీ ఎకో పార్కును అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని కేబీఆర్ పార్కులో ఉన్న అన్ని సౌకర్యాలు త్రివేణివనంలో కల్పించినునట్లు చెప్పారు. టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతిని



పరిరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చన్నారు. మానవాళికి ప్రాణవాయువును అందించే చెట్లు, అడవులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ చెట్లను నాటి వాటిని సంరక్షించే అలవాటు చేసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జాతీయ రహదారి పక్కనే ఉన్న త్రివేణివనం- ఫారెస్ట్ ఎకో పార్కు ఎంతో ఆకర్షణీయంగా అభివృద్ధి చేయబడిందన్నారు. పార్కులో సైక్లింగ్ వంటి ప్రత్యేక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు అధిక సంఖ్యలో సందర్శించి పార్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇదే స్ఫూర్తితో వనమహోత్సవంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. అనంతరం అటవీ శాఖ రూపొందించిన వనమహోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. పిమ్మట సఫారీ వాహనంలో ఎకో పార్కును సందర్శించి వివిధ సౌకర్యాలను పరిశీలించడంతో పాటు మొక్కలు నాటారు. అనంతరం జెండా ఊపి సైక్లింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, మున్సిపల్ చైర్మన్ యూనిస్, ఉజ్వల్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, జిల్లా అటవీ అధికారి ప్రసాద్ రెడ్డి, నిమ్జ్ డిప్యూటీ కలెక్టర్, ఆర్డీఓ, తహసీల్దార్, అటవీ శాఖ అధికారులు, పోలీసు అధికారులు, మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత రొమ్ము క్యాన్సర్ శిబిరాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ జనార్ధన్



**జిన్నారం వాస్తవ తెలంగాణ న్యూస్** తొలి దశలోనే రోగాన్ని గుర్తిస్తే ఎలాంటి రోగం అయినా నివారించవచ్చునని చైర్మన్ జనార్ధన్ అన్నారు జిన్నారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన ఉచిత రొమ్ము శిబిరాన్ని జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్ కమిషనర్ నరేందర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా చైర్మన్ జనార్ధన్ మాట్లాడుతూ మహిళలు రొమ్ము క్యాన్సర్ బారిన పడకుండా ఉండాలంటే అలానాటి జీవన శైలిని కొనసాగించాలని సూచించారు భవిష్యత్తు తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ మంచి ఆహారం సరైన నిద్ర సరైన జీవనశైలిని కొనసాగించాలని కోరారు డాక్టర్ ప్రజ్ఞా చిగురుపాటి వారి వైద్య బృందం గ్రాండ్ వెల్స్ ఏఐజి హాస్పిటల్ సౌజన్యంతో ఇలాంటి ఉచిత వైద్య సేవలు ప్రజలు తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని కోరారు అదే విధంగా వైద్య బృందం వారి సేవలు మారుమూల ప్రాంతాలకు కూడా వారి వైద్య సేవలు అందించాలని కోరారు ఇక్కడి ప్రాంతంలో కూలి నాలి చేసుకొని బ్రతికే నిరుపేదలు ఉంటారని వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు పేద ప్రజల కోసం అందిస్తున్న వైద్య సేవలను ఈ సందర్భంగా చైర్మన్ అభినందించారు అనంతరం వైద్యురాలు మాట్లాడుతూ మహిళలు రొమ్ము క్యాన్సర్ పై అవగాహన లేకపోవడం వల్ల ప్రతి ఏటా ఎంతోమంది క్యాన్సర్ బారిన పడుతున్నారని 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళ రొమ్ము ఎక్సరే తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు తొలి దశలోనే గుర్తిస్తే క్యాన్సర్ మహమ్మారిని నిర్మూలించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు తమ వైద్య బృందం ఆధ్వర్యంలో గ్రామాలలోని మహిళలకు అవగాహన కల్పిస్తూ పరీక్షలను నిర్వహిస్తున్నామని తెలిపారు నిరుపేదలకు పూర్తి వైద్యం అందిస్తామని ఈ వైద్య సేవలు ప్రతి గ్రామంలోనూ నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మన్నె మానస రఘు, పర్వతాలు, దీన ప్రవీణ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మున్సిపల్ సిబ్బంది , ఆశా వర్కర్లు ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గ బీజేపీ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పై అవగాహన సమావేశం





**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** సార్ కార్యక్రమం పై, ఎన్యూమరేషన్ ఫామ్ , కావల్సిన సంబంధిత పత్రాల పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలి...చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. SIR కార్యక్రమం లో బి.ఎల్.ఏ, బి.ఎల్.ఓ లా పాత్ర ఎంత కీలకమో ప్రజలకు అవగాహన కల్పించడం అంతే కీలకం...రాష్ట్ర నాయకులు మర్రి శశిధర్ రెడ్డి. బి.ఎల్.ఏ లు ప్రతి ఒక్కరూ ప్రతి రోజు ఇంటి ఇంటి సర్వే లో పాల్గొనాలి...జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి. పోటీ చేయాలనుకునే అభ్యర్థులకు, నాయకులకు, కార్యకర్తలకు ఇదే సువర్ణ అవకాశం. బూత్ లో నీ దొంగ ఓట్లు, డబుల్ ఓట్లు తొలగించి, ఒకే ఇంట్లో ఉన్న ఫ్యామిలీ ఓట్లు అదే బూత్ వచ్చేలా చూడటం అలాగే ఓట్లు లేని కొత్త ఓటర్లకు అవకాశం కల్పించాలని బి.ఎల్.ఏ దిశానిర్దేశం చేసిన...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ చందా నగర్ క్రిస్టల్ గార్డెన్స్ లో నిర్వహించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ బి.ఎల్. ఏ లు, నాయకుల విస్తృత స్థాయి సమావేశంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మర్రి శశిధర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్ రావు, అజిత్ , ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, మహిళా మోర్చా కార్యదర్శి పద్మ, ఎస్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు హనుమంత్ నాయక్ , రాష్ట్ర నాయకులు బల్దా అశోక్, కాంచన కృష్ణ, జిల్లా కార్యదర్శి మాణిక్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ గౌడ్, జిల్లా ఇంచార్జి ఆలే భాస్కర్, సార్ ఇంచార్జి చెన్న కేశవ రెడ్డి, వెంకట రమణ మరియు ఇతర నాయకులు కార్యకర్తలు, బి.ఎల్. ఏ లు పాల్గొన్నారు, ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ బి. ఎల్. ఏ లు ప్రతి రోజు బి.ఎల్.ఓ లతో పాటు రోజు ప్రతి ఇంటికి వెళ్ళాలని, ఎన్యూమరేషన్ ఫామ్ లు, బి.ఎల్.ఓ ఇవ్వాల్సిన సంబంధిత పత్రాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి వారి నుండి వివరాలు సేకరించేలా చూడాలన్నారు, మర్రి శశిధర్ రెడ్డి గారు మాట్లాడుతూ బి.ఎల్. ఏ కు ఆ బూత్ లో ఎన్ని వోట్లు ఉన్నాయి, ఏ వర్గాల వారు ఉన్నారు ఇలా అవగాహన ఉండాలని, అలాగే గేటెడ్ కమ్యూనిటీలలో బూత్ ఏర్పాటు చేయించడానికి, మన యాప్ ద్వారా వివరాలు నింపి ఓటర్లు కు ఫామ్ లు అందజేస్తే చాలా సులువుగా ఉంటుందని తెలియజేశారు, జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల రోజులు ప్రతి బి.ఎల్.ఏ ఇంటి ఇంటి సర్వే లో పాల్గొని రోజు వారిగా వచ్చిన వివరాలను నాయకులకు అందజేయాలని , సీనియర్ నాయకులు, శక్తి కేంద్ర ఇంచార్జులు ,జిల్లా నాయకులు వారి అండగా ఉండాలని సూచించారు, రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ పోటీ చేయాలనుకునే ప్రతి ఒక్కరూ మీ డివిజన్ల లో తిరగాలని, మీకు SIR సువర్ణ అవకాశమని, ప్రతి రోజులు బి.ఎల్. ఏ నుండి రిపోర్ట్స్ తీసుకుంటు బి.ఎల్. ఏ లకు అండగా ఉండాలన్నారు, బి.ఎల్.ఏ లు లేని బూత్ లలో మన నాయకులు , మన అనుబంధ సంస్థల నాయకులు పర్యటించేలా చూడాలన్నారు, ఇంటి ఇంటి కి తిరగడం వలన ఈ నెల రోజులు ప్రతి ఇంట్లో ఎవరు ఉన్నారు, ఎవరు లేరు అనేది మీకు అర్థం అవుతుందని మనకు ఎలక్షన్స్ లో వారిని గుర్తించడం సులువుగా ఉంటుందన్నారు, బి.ఎల్. ఏ లు ఎవరైతే లేరో వాళ్ళ ఓటు తీయించి, ఉన్న వాళ్ళకు ఓటు హక్కు కల్పించాలని అలాగే డబుల్ ఓట్లు ,దొంగ ఓట్లు తీయించడానికి ఇదే సరైన అవకాశమని, ఒకే ఇంట్లో ఉంటున్న ఫ్యామిలీ వేరే వేరే బూత్ లలో ఉన్న ప్రతి ఓటు అదే బూత్ లో వచ్చేలా చూడాలన్నారు, బి.ఎల్.ఏ ప్రతి రోజు ఇంటి ఇంటి సర్వే అయిపోయిన వెంటనే బి.ఎల్.ఓ లా వద్ద నుండి ఈరోజు ఎంత మంది ఓటర్లు ను కలిశాం ,ఫామ్ 6 ఎన్ని వచ్చాయి,ఫామ్ 7 ఎన్ని వచ్చాయి,ఫామ్ 8 ఏన్ని వచ్చాయి ఇలా వివరాలను సేకరించి నాయకులకు అందజేయాలన్నారు, ఈ సర్వే జరిగే సమయంలో వేరే పార్టీ బి.ఎల్. ఏ లు ఏదైనా సమస్య చేస్తుంటే వెంటనే మీకు దగ్గరలోని నాయకులకు, కార్యకర్తలకు వెంటనే సమాచారం ఇవ్వాలని మీకు ఏ అవసరం ఉన్న, ఏ సమస్య ఉన్న మీకు అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాల్ద అశోక్, రవీందర్రావు, కేశవరావు, బుచ్చిరెడ్డి ,వసంత్ యాదవ్ , ప్రభాకర్ యాదవ్ ,అనిల్ గౌడ్, మాణిక్ రావు అజిత్, ఎల్లేష్, రామరాజు, కృష్ణంరాజు, దుర్గాప్రసాద్ , పద్మ ,విజయలక్ష్మి, కాంచన కృష్ణ, మల్లేష్ గౌడ్ ,అర్జున్, రామ్ రెడ్డి, గణేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

# మల్కాజ్గిరి ఎమ్మెల్యేకూ జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసి న నాయకులు



**వాస్తవ తెలంగాణా డైలీ న్యూస్..** బొల్లారం.మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి కీ జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసిన డాక్టర్. సామజిక సేవకర్త సీనియర్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు నార్ల సురేష్. అనంతరం సురేష్ మాట్లాడుతూ రాజశేఖరరెడ్డి. నిండు నూరేళ్లు అష్ట ఆయురారోగ్యాలతో ఉండాలని అ భగవంతుని కోరుకుంటున్నని. తెలిపారు. ఈ కార్యక్రమం లో మచ్చబొల్లారం కూ చెందిన. సీనియర్ నాయకురాలు రాసమాన సులోచన. శంకర్ రెడ్డి. భాషిరుదిన్. వంశీ. సత్తన్న మరియు శారదా పుష్పగుచం. ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**రామచంద్రపురం వాస్తవ తెలంగాణ న్యూస్** ఎమ్మెల్సీ అంజిరెడ్డి తన జన్మదినాన్ని పురస్కరించుకొని కుటుంబ సమేతంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామివారి దివ్యక్షేత్రాన్ని దర్శించుకునే భాగ్యం కలిగింది. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి, తీర్థప్రసాదాలను భక్తిశ్రద్ధలతో స్వీకరించారు. ఆ శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ తెలంగాణ ప్రజలపై ప్రసరించాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యసంపదలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా ప్రార్థించాను. తన పై అపారమైన ప్రేమాభిమానాలు చూపుతూ, నిరంతరం నాకు అండగా నిలుస్తున్న ప్రజాప్రతినిధులకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు, అభిమానులకు తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాని అన్నారు.

# తెల్లాపూర్ శ్రీ విజయదుర్గా పెద్దమ్మ తల్లి ఆలయంలో నవగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న నీలం మధు





**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** నూతన దేవాలయాల నిర్మాణంతో ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుందని, ఆధ్యాత్మికత తో మానసిక ప్రశాంతత లభిస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు.గురువారం తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని జ్యోతిరావుపూలే కాలనీలో వెలసిన శ్రీ విజయదుర్గా పెద్దమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో శ్రీ శివ పంచాయతన సహిత నవగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది.జూన్ 16వ తేదీ నుండి 18వ తేదీ వరకు మూడు రోజుల పాటు వేద పండితుల ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ ముగింపు వేడుకల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు, పూర్ణాహుతి కార్యక్రమాలలో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని, స్వామి వారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి, తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ... భక్తిభావం అనేది మనుషులలో మానసిక ప్రశాంతతను, సానుకూల శక్తిని నింపుతుందని పేర్కొన్నారు. గ్రామంలో ఇలాంటి దైవ కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని ఆకాంక్షించారు. ఇంతటి అద్భుతమైన ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని విజయవంతం చేసిన ఫౌండర్స్ కొల్లూరి అమృత సత్యయ్య దంపతులకు, భరత్, ఆలయ కమిటీ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. భగవంతుని కృపాకటాక్షాలు రాష్ట్ర ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ప్రార్థించారు ఈ కార్యక్రమంలో చిన్న శ్రీశైలం యాదవ్, మాజీ కార్పొరేటర్ పుష్పనాగేష్ యాదవ్, సీనియర్ నాయకులు పార్టీ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, డాకూర్ రామ్ మోహన్ రెడ్డి, లింగం, మధుసూదన్, రవి చారి, పాండు, బాబు గౌడ్, ఐలేష్ యాదవ్, ధరణి రాజు, రాజేష్, లక్ష్మణ్, కాంగ్రెస్ శ్రేణులు , భక్తులు తదితరులు పాల్గొన్నారు..

# జలమండలి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై జలమండలి ED సంతోష్ రెడ్డి , డైరెక్టర్ నారాయణ,GM కృష్ణ , GM హరిశంకర్, తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్ మరియు జలమండలి అధికారులతో సమీక్షా సమావేశం జరిపిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ .ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధి లోని పలు కాలనీల వాసుల నుండి వచ్చిన వినతి పత్రాలను పరిగణలోకి తీసుకొని అత్యవసర పనుల పై తక్షణమే స్పందించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ప్రతి ఫిర్యాదు పై స్పందించాలని, ప్రజలకు జవాబుదారీతనంగా ఉండలని , ప్రజల నుండి వచ్చే ప్రతి అర్జీ పరిష్కారానికి కృషి చేయాలని,ప్రజలకు ఎల్లవేళలో అందుబాటులో అధికారులు ఉండలని PAC చైర్మన్ గాంధీ తెలియచేసారు. వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఇబ్బందులు లేకుండా నీటి సరఫరా లో అంతరాయం లేకుండా చూడలని, ప్రజలకు స్వచ్ఛమైన మంచి నీరు అందించాలని, కలుషితం కలుగకుండా చూడలని, స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని అధికారులకు పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సమగ్ర , సంతులిత అభివృద్ధి లో భాగంగా ప్రతి డివిజన్ల లో మౌళికవసతుల కల్పన కొరకై ప్రతి డివిజన్ లో అవసరమైన ప్రతిపాదనలు తీసుకో వడం జరిగినది అని,పనులు త్వరిత గతిన చేపట్టాలని, అత్యవసర పనుల ను గుర్తించి,ప్రథమ ప్రాధాన్యత గా పనులు గుర్తించి త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు తెలియచేసిన పిఏసి చైర్మన్ గాంధీ అదేవిధంగా అధికారులు సమన్వ యంతో కలిసి పని చేయాలని, అభివృద్ధి విషయ ంలో ఎక్కడా రాజీ పడకూడదని, ప్రస్తుతం జరుగుతున్న పనుల పురోగతి పై సమీక్షా జరపడం జరిగినది. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.డ్రైనేజి వ్యవస్థ పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని , ఎక్కడ పొంగి పొర్లకుండా చూడలని,పైప్ లు మిగిలిపోయిన చోట మార్చాలని అవసరమున్న చోట కొత్త ప్రతిపాదనలు తీసుకోవాలని, పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, కొత్తగా చేపట్టాల్సిన UGD పైప్ లైన్ మరియు మంచి నీటి పైప్ లైన్ కొరకు ప్రతిపాదనలు తీసుకోవాలని, పనులు ప్రథమ ప్రాధాన్యత గుర్తిచి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని, యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని , విధులలో అలసత్వం ప్రదర్శించకూడదు అని , ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలని పిఏసి చైర్మన్ గాంధీ అధికారులకు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు DGM శ్రీమన్నారాయణ, DGM శ్రీనివాసరాజు, DGM నరేందర్, DGM శ్రీహరి మేనేజర్లు సందీప్ , విక్రమ్ రెడ్డి, సలోమీ, ప్రియాంక ,అనిల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ మున్సిపల్( పదవ10 వ)వార్డులో, ప్రజలతో తడి పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం



**నర్సాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్** మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ ఆదేశాల మేరకు నర్సాపూర్ పురపాలక సంఘం లో తడి, పొడి మరియు హానికర చెత్త వేరు చేయు విధానం పై, ఘన పదార్థ వ్యర్థాల నిర్వహణ చట్టం 2026 ప్రకారం కమిషనర్ చెరుకు సాయికుమార్ ఆధ్వర్యంలో 10 వ వార్డు లో ప్రజలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి వైస్ చైర్ పర్సన్ వనముల బుచ్చేష్ యాదవ్ , స్థానిక కౌన్సిలర్ కండెల రాజు, ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు

ఈ సందర్భంగా నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు విధిగా తడి, పొడి హానికర మరియు ప్రమాదకర చెత్తను నాలుగు రూపాలలో వేరుచేసి పురపాలక సంఘం చెత్త ఆటో కి ఇవ్వడం వలన వాటిని తిరిగి రీసైక్లింగ్ చేసి ఉపయోగపడే వస్తులుగా, ఎరువులుగా మార్చవచ్చని తెలియజేశారు, మరియు వైస్ చైర్ పర్సన్ వనముల బుచ్చేష్ యాదవ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు విధిగా చెత్తను మున్సిపల్ అధికారులు సూచించిన మేరకు వేరు చేసి ఇవ్వవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వైట్ల మధుసూదన్ , మున్సిపల్ అధికారులు, వార్డు అధికారులు, సిబ్బంది, పధవ వార్డు ప్రజలు పాల్గొన్నారు

# నర్సాపూర్ సర్కిల్ నూతన సీఐ రంగా కృష్ణ గారికి ఘన సన్మానం




**నర్సాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్** మెదక్ జిల్లా నర్సాపూర్ సర్కిల్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రంగా కృష్ణ ను యునైటెడ్ నోబెల్ హ్యూమన్ రైట్స్ కమిటీ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా యునైటెడ్ నోబెల్ హ్యూమన్ రైట్స్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మహమ్మద్ జహీర్ ఇక్బాల్ గారు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. నర్సాపూర్ నియోజకవర్గ ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో సీఐ రంగా కృష్ణ విశేష సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కమిటీ రాష్ట్ర సభ్యులు పరమేశ్వర్ గౌడ్ , కుదరత్ అలీ , మొహ్సిన్ పాల్గొని నూతన సీఐ గారికి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా సీఐ రంగా కృష్ణ గారు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. జారీ చేసిన వారు యునైటెడ్ నోబెల్ హ్యూమన్ రైట్స్ కమిటీ తెలంగాణ రాష్ట్ర కమిటీ.

# ఎమ్మెల్సీ అంజిరెడ్డి జన్మదినం సందర్భంగా వారిని సన్మానించిన బిజెపి సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి



**రామచంద్రపురం వాస్తవ తెలంగాణ న్యూస్** బిజెపి సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి ఎమ్మెల్సీ అంజి రెడ్డి ని గౌరవపూర్వకంగా కలిసి, సన్మానించి, ఆయనకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి మాట్లాడుతూ నిత్యం ప్రజలతో మమేకమై ప్రజల యొక్క సమస్యలు తీరుస్తున్నటువంటి ఎమ్మెల్సీ అంజిరెడ్డికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంజర్ల సునంద కృష్ణమూర్తి , రజిని, రాఘవేందర్, రాజేశ్వరి మరికొందరు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఫీమేల్ స్పై మూవీ 'ఆల్ఫా'

- ఆలియా, శర్వరి యాక్షన్ సన్నివేశాలు హైలైట్
- అందరినీ ఆకట్టుకుంటున్న ట్రైలర్




యష్‌రాజ్ ఫిల్మ్స్ (వైఆర్ఎఫ్) ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న 'ఆల్ఫా' చిత్రంలో ఇద్దరు అత్యంత నైపుణ్యం కలిగిన మహిళా సూపర్ ఏజెంట్ల మధ్య సాగే పోరాటం ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ఇందులో ఆలియా భట్ సీత అలియాస్ ఆల్ఫా అనే అత్యంత ప్రమాదకరమైన హంతకురాలు, ఒంటరిగా మిషన్లు పూర్తి చేసే ఏజెంట్‌గా కనిపించనుంది.బాబీ డియోల్ పోషించిన ఫతే పాత్ర చేతిలోనే పెరిగి, అతడినే తండ్రిలా భావించే సీత.. ఒక దశలో ఆల్ఫా ప్రోగ్రామ్ వెనుక ఉన్న చీకటి నిజాలను తెలుసుకుని తిరుగుబాటు చేస్తుంది. ఈ క్రమంలోనే కథలోకి శర్వరి పోషిస్తున్న మరో రహస్యమైన సూపర్ ఏజెంట్ పాత్ర ప్రవేశిస్తుంది. ఆల్ఫాను పట్టుకోవాలనే లక్ష్యంతో రంగంలోకి దిగే ఈ పాత్రకు, సీత పాత్రకు మధ్య ఉన్న అనుబంధం సినిమాకు ప్రధాన ఆకర్షణగా మారనుంది.

మొదట్లో ఈ ఇద్దరు కథానాయికల మధ్య తీవ్ర పోటీ వాతావరణం కనిపిస్తుంది. ఒకరినొకరు అంతం చేయాలనే పట్టుదలతో తలపడే యాక్షన్ సన్నివేశాలు, కత్తియుద్ధాలు ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేస్తాయి. ఇద్దరు బాలీవుడ్ ప్రముఖ నటీమణులు పోటాపోటీగా నటించిన ఈ ఘట్టాలు ప్రేక్షకులకు హైవోల్టేజ్ యాక్షన్ అనుభూతిని అందించనున్నాయి.ఈ ఇద్దరి మధ్య సాగే స్పై వర్సెస్ స్పై పోరాటం ప్రేక్షకుల్లో కొత్త ఉత్కంఠను రేకెత్తిస్తుంది. అయితే, ఈ సంఘర్షణలో అసలు మలుపు తమ ఇద్దరికీ ఒకే శత్రువు ఉన్నాడనే విషయం తెలిసిన తర్వాత వస్తుంది. తమను పెంచి పెద్ద చేసిన మెంటార్ ఫతేనే అసలు విలన్ అని గ్రహించిన ఆలియా, శర్వరి తమ విభేదాలను పక్కన పెడతారు.ఫతేను అంతం చేయడమే లక్ష్యంగా ఈ ఇద్దరు మహిళా సూపర్ ఏజెంట్లు చేతులు కలిపి ఒక జట్టుగా మారతారు. మొదట్లో ప్రత్యర్థులుగా నిలిచిన వీరు, చివరికి కలిసి శత్రువును ఎలా ఎదుర్కొన్నారు? అతనిపై ఎలా విజయం సాధించారు? అనేదే 'ఆల్ఫా' చిత్రంలోని ప్రధాన కథాంశం.

# దీపావళికి మామ అల్లుళ్ల ఢీ

- రజనీ జైలర్ 2
- ధనుష్ మైల్‌స్టోన్ మూవీలు రిలీజ్
- అధికారికంగా విడుదల తేదీ ప్రకటన




పండుగ సీజన్ల వేళ స్టార్ హీరోల చిత్రాలు పోటీ పడటం సర్వసాధారణం. అయితే ఈ ఏడాది కోలీవుడ్ దీపావళి రేసు మాత్రం అత్యంత ప్రత్యేకంగా మారబోతోంది. తమిళ చిత్ర పరిశ్రమకు చెందిన ఇద్దరు వర్సటైల్ స్టార్స్, ఒకప్పటి మామఅల్లుళ్లు అయిన సూపర్ స్టార్ రజనీకాంత్, నెల్సన్ దిలీప్‌కుమార్ కాంబినేషన్‌లో వస్తున్న 'జైలర్ 2' మరియు ధనుష్ మైల్‌స్టోన్ చిత్రం ఒకే సీజన్‌లో తలపడనున్నట్లు కోలీవుడ్ వర్గాల సమాచారం.

నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన 'జైలర్' చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు సృష్టించిందో అందరికీ తెలిసిందే. ఈ బ్లాక్‌బస్టర్ హిట్‌కు సీక్వెల్‌గా వస్తున్న 'జైలర్ 2' పై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం ఈ ప్రతిష్ఠాత్మక చిత్రం షూటింగ్ ఇప్పటికే దాదాపు చివరి దశకు చేరుకుంది. పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా వేగవంతం చేసి ఈ ఏడాది దీపావళి కానుకగా ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేయడానికి చిత్ర యూనిట్ ప్లాన్ చేస్తోంది. మరోవైపు వరుస విజయాలతో దూసుకుపోతున్న రజనీకాంత్ మాజీ అల్లుడు, నేషనల్ అవార్డ్ విన్నర్ ధనుష్ కూడా స్పీడ్ పెంచారు. ధనుష్ నటిస్తున్న తాజా చిత్రం 'ధనుష్ 55'. అసురన్ ఫేమ్ రాజ్ కుమార్ పెరియసామి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుగుతుండగా దీపావళి టార్గెట్‌గానే రిలీజ్ చేయాలని భావిస్తున్నారు. రజనీకాంత్ వర్సెస్ ధనుష్ అనగానే అభిమానుల్లోనే కాకుండా ట్రేడ్ వర్గాల్లోనూ క్యూరియాసిటీ నెలకొంది. ఒకవైపు 'జైలర్ 2' బ్రాండ్ ఇమేజ్.. మరోవైపు ధనుష్ కంటెంట్ ఓరియెంటెడ్ పవర్‌ఫుల్ పర్ఫార్మెన్స్. ఈ దీపావళి రేసులో మామమాజీ అల్లుళ్లలో బాక్సాఫీస్ విజేతగా ఎవరు నిలుస్తారో చూడాలి.

# జననాయగన్‌కు క్లియర్?



- ఈ 26న సినిమా విడుదలకు మేకర్స్ ప్రయత్నాలు
- సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ అనుమతిపైనే ఉత్కంఠ
- విడుదల ఆలస్యమైతే డబ్బులు వెనక్కి ఇస్తామని నిర్మాతల హామీ
- పలు వివాదాలు, కోర్టు కేసుల కారణంగా వాయిదా పడుతూ వచ్చిన సినిమా
- తమిళనాడు సీఎం విజయ్ చివరి చిత్రం 'జననాయగన్'

తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన జోసఫ్ విజయ్, పూర్తిస్థాయి రాజకీయాల్లోకి వెళ్లే ముందు నటించిన చివరి చిత్రం **'జననాయగన్'** విడుదలకు సంబంధించి కీలక అప్‌డేట్ వెలువడింది. ఎన్నో వాయిదాల అనంతరం ఈ పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌ను జూన్ 26న థియేటర్లలో విడుదల చేయాలని చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది. అయితే, ఈ సినిమా విడుదల పూర్తిగా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) నుంచి తుది అనుమతి లభించడంపైనే ఆధారపడి ఉంది.

తాజా సమాచారం ప్రకారం, జూన్ 19 నాటికి సెన్సార్ సర్టిఫికెట్ లభిస్తుందని చిత్రబృందం ఆశాభావం వ్యక్తం చేస్తోంది. ఎలాంటి ఆటంకాలు లేకుండా సర్టిఫికేషన్ ప్రక్రియ పూర్తయితే, జూన్ 26న సినిమా విడుదల ఖాయమయ్యే అవకాశం ఉంది. ఒకవేళ జూన్ 22 నాటికీ అనుమతులు లభించకపోతే, డిస్ట్రిబ్యూటర్ల నుంచి తీసుకున్న అడ్వాన్సులను తిరిగి చెల్లించేందుకు నిర్మాతలు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఈ పరిస్థితి తలెత్తితే, తన పారితోషికాన్ని కూడా వెనక్కి ఇచ్చేందుకు విజయ్ ముందుకు వచ్చినట్లు తెలుస్తోంది. దర్శకుడు హెచ్. వినోద్ తెరకెక్కించిన ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మించింది. ఇందులో పూజా హెగ్డే, మమితా బైజు, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషించగా, అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. వాస్తవానికి ఈ సినిమాను ఈ ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 9న విడుదల చేయాలని భావించారు. అయితే, 2025 డిసెంబరులో సెన్సార్‌కు వెళ్లినప్పటి నుంచి ఈ చిత్రానికి అనేక అడ్డంకులు ఎదురయ్యాయి. ఫిర్యాదులు, రివైజింగ్ కమిటీ సమీక్షలు, మద్రాస్ హైకోర్టు మరియు సుప్రీంకోర్టులో న్యాయపోరాటాలు, అలాగే ఏప్రిల్‌లో సినిమా ఆన్‌లైన్‌లో లీక్ కావడం వంటి కారణాలతో విడుదల నెలల తరబడి వాయిదా పడుతూ వచ్చింది.



# అచ్చియమ్మకు కత్తెర

- మరో ఐదు నిమిషాల చెర్రీ యాక్షన్ సన్నివేశాలు
- 'పెద్ది' కొత్త వెర్షన్ విడుదల

మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్, బుచ్చిబాబు సన కాంబినేషన్‌లో తెరకెక్కిన రూరల్ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధిస్తూ దూసుకుపోతోంది. కేవలం రెండు వారాల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.400 కోట్ల క్లబ్‌లో చేరిన ఈ చిత్రం, ఈ ఏడాది దక్షిణ భారత సినీ పరిశ్రమలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా కొత్త రికార్డు సృష్టించింది. రామ్ చరణ్ నటనకు ప్రేక్షకులతో పాటు విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విజయోత్సాహంలో ఉన్న చిత్రబృందం, 'పెద్ది' చిత్రానికి సంబంధించిన సరికొత్త వెర్షన్‌ను నేటి నుంచి థియేటర్లలో ప్రదర్శించనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. అయితే, ఈ చిత్రంలో హీరోయిన్ జాన్వీ కపూర్ పోషించిన అచ్చియమ్మ పాత్రకు సంబంధించిన కొన్ని సన్నివేశాలపై సోషల్ మీడియాలో విమర్శలు వ్యక్తమయ్యాయి. దీంతో ఆ పాత్రకు సంబంధించిన కొన్ని సన్నివేశాలను తొలగించినట్లు తెలుస్తోంది. మరోవైపు, తొలగించిన సన్నివేశాల స్థానంలో మెగా అభిమానులను ఉర్రూతలూగించేలా రామ్ చరణ్ నటించిన మరికొన్ని ప్రభావవంతమైన సన్నివేశాలను జోడిస్తున్నట్లు దర్శకుడు బుచ్చిబాబు సన తెలిపారు. గతంలో ఎడిటింగ్ సమయంలో తొలగించిన కొన్ని కీలక సన్నివేశాలను తిరిగి చేర్చడం ద్వారా సినిమా ప్రభావం మరింత పెరుగుతుందని చిత్రబృందం భావిస్తోంది.రేపటి నుంచి మొత్తం 5 నిమిషాల 56 సెకన్ల అదనపు నిడివితో** కూడిన కొత్త వెర్షన్ థియేటర్లలో ప్రదర్శించబడనుంది. రామ్ చరణ్ పాత్రను




మరింత ఉన్నతంగా ఆవిష్కరించే ఈ సన్నివేశాలు కథనానికి అదనపు బలాన్ని చేకూర్చనున్నాయని చిత్ర యూనిట్ తెలిపింది.

# మాలీవుడ్‌పై ఫాతిమా ప్రశంసలు

**పర్యాటకం, సంస్కృతిలో కేరళే బెస్ట్ అంటూ కితాబు**

బాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటి ఫాతిమా సనా షేక్. 'దంగల్' సినిమా ద్వారా ఆమెకు విశేషమైన గుర్తింపు లభించింది. ఆ చిత్రం విజయం ఆమె కెరీర్‌కు కొత్త మలుపు తీసుకొచ్చింది. తాజాగా ఈ నటి కేరళ పర్యటనకు సంబంధించిన అనుభవాలను పంచుకున్నారు.కేరళ రాష్ట్రంతో తనకున్న అనుబంధాన్ని, అక్కడి వాతావరణం తనపై చూపిన ప్రభావాన్ని ఓ ఇంటర్వ్యూలో వివరించారు. కేరళ కేవలం ప్రకృతి అందాలకే కాకుండా కళలు, సంస్కృతికి కూడా నిలయమని కొనియాడారు.కేరళలో అడుగుపెట్టిన ప్రతిసారీ అక్కడి ప్రజల్లో బలమైన కళాత్మక అభిరుచి, లోతైన సాంస్కృతిక అవగాహన స్పష్టంగా కనిపిస్తాయని ఆమె అన్నారు. అక్కడి ప్రజల జీవనశైలిలోనే కళలు అంతర్భాగంగా మారిపోయాయని అభిప్రాయపడ్డారు. పెద్ద నగరాల్లోనే కాకుండా చిన్న గ్రామాల్లో సైతం సాహిత్యం, సంస్కృతి పట్ల ప్రజల్లో కనిపించే అవగాహన, గౌరవం తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని తెలిపారు.

ముఖ్యంగా మలయాళ చిత్ర పరిశ్రమ సాధిస్తున్న పురోగతి, వారు ఎంచుకునే కథాంశాల వెనుక ఉన్న కళాత్మక నేపథ్యం తనను ప్రభావితం చేసిందని ఫాతిమా పేర్కొన్నారు. ప్రస్తుతం మలయాళ సినిమాలు దేశవ్యాప్తంగా ఆదరణ పొందుతున్న నేపథ్యంలో, వాటిలో కనిపించే సహజత్వం, పాత్రల రూపకల్పన వెనుక దశాబ్దాల సాంస్కృతిక వారసత్వం ఉందని చెప్పారు.ఒక నటిగా ఇలాంటి సృజనాత్మక వాతావరణం తనకు ఎంతో స్ఫూర్తినిస్తుందని ఫాతిమా సనా షేక్ తెలిపారు. బాలీవుడ్‌తో పాటు ఇతర ప్రాంతీయ చిత్ర పరిశ్రమలకు చెందిన నటీనటులు కూడా కేరళను కేవలం పర్యాటక ప్రాంతంగానే కాకుండా, సృజనాత్మకతకు కేంద్రంగా చూస్తున్నారని అన్నారు. కేరళ సంప్రదాయాలు, అక్కడి కళారూపాలు తనకు మానసిక ప్రశాంతతను కలిగించాయని, ఆ రాష్ట్రం తనపై చెరగని ముద్ర వేసిందని ఫాతిమా సనా షేక్ పేర్కొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794